Published Date:	11 Oct 2025	Publication:	Andhra Prabha (Telugu) [Hyderabad]
Journalist:	Bureau	Page No:	7
Circulation:	25,000		

పోర్ట్‌ఫోలియో 360ని

ఆవిష్కరించిన టాటా అసెట్ మేనేజ్‌మెంట్

ముంబై: ఈక్వల్ వన్ మనీతో కలిసి టాటా అసెట్ మేనేజ్‌మెంట్ తమ టాటా మ్యూచువల్ ఫండ్ యాప్‌లో ఇండస్ట్రీలో తొలిసారిగా పోర్ట్‌ఫోలియో 360 ఫీచర్‌ను ఆవిష్కరించింది. పాదర్శకంగా, వేగంగా ఇన్వెస్టర్లు తమ మొత్తం ఫైనాన్షియల్ పోర్టుఫోలియోను ఒకేచోట చూసుకునేందుకు ఇది తోడ్పడుతుందని సంస్థ తెలిపింది. ఈ ఫీచర్‌ను గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో ఆవిష్కరించింది. పెట్టుబడులను మరింత సరళంగా మార్చడం, ఆర్థిక ప్లానింగ్‌ను డేటా ఆధారితమైనదిగా అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు ఇది ఉపయోపగపడు తుందని తెలిపింది. కేవలం కొన్ని క్లిక్‌ల ద్వారా పూర్తి నియంత్రణతో బహుళ వనరుల నుంచి ఇన్వెస్టర్లు తమ ఆర్థిక డేటాలను సరక్షితంగా అగ్రిగేట్ చేసుకోవచ్చు. వివిధ బ్యాంక్ అకౌంట్లు, మ్యుచువల్ ఫండ్‌లు, ఈక్విటీలు, ఎఫ్‌డీలు మొదలైన వాటి నికర విలువ వివరాలను సమగ్రంగా ఒకే దగ్గర ఈ ఫీచర్‌తో చూసుకోవచ్చు.